పర్యావరణాన్ని పరిరక్షించాలి

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, శ్రీమాన్ గ్రూప్ ఎండీ అనూప్ చక్రవర్తి కలిసి.. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. వేంకటేశ్వర స్వామి ప్రతిమను గవర్నర్‌కు అందజేశారు. **-ఖైరతాబాద్**

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 5: మట్టి గణపతులు పూజించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. గురువారం యూసుఫ్‌గూడ డివిజన్ శ్రీకృష్ణా నగర్ లేబర్ అడ్డా వద్ద కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్‌తో కలిసి మట్టి గణనాథుల ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ కమల్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ దాస్, నాయకులు కైసర్ జాన్, గీతా గౌడ్, అమ్మాజీ, నిర్మల, రమాదేవి, రజిని, సీహెచ్.సాయిలక్ష్మి, ప్రసన్న, విమల, వేణుగోపాల్, సంతోష్, శరత్, హాజర్, ఫయీం, ధర్మారావు, తేజ పాల్గొన్నారు.

మట్టి గణపతులు పూజించాలి

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజించాలని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. కార్మికనగర్ కూడలిలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.

నిబంధనలకు అనుగుణంగా ..

గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించుకోవాలని జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులు సూచించారు. యూసుఫ్‌గూడ, బోరబండలో 19 వ సర్కిల్ డీసీ జాకియా సుల్తానా ఆధ్వర్యంలో అధికారులు ట్రాన్సిట్ వాక్‌ను నిర్వహించారు. ఈఈ రాజ్‌కుమార్, టౌన్ ప్లానింగ్ ఇన్‌చార్జి ఏసీపీ జె.కృష్ణవేణి, ఏఎంఓహెచ్ డాక్టర్ పి.సాల్మన్, యూబీడీ మేనేజర్ యూసుఫ్ పాషా, డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు, ఏసీపీ, ఇతర పోలీసు అధికారులు, వివిధ విభాగాల హెచ్ఓడీలు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ

మణికొండ : మట్టి గణనాథులను పూజించాలని కౌన్సిలర్ నవీన్‌కుమార్ అన్నారు. అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని స్వామి వివేకానంద పార్కులో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిటిజన్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్, జాయింట్ సెక్రటరీ బి.ఉపేంద్రనాథ్‌రెడ్డి, గురుకుల విశ్వనాథ్, పి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్ : మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు హరీశ్ బాల అన్నారు. హెచ్ఎండీఏ సహకారంతో ఎస్ఎన్ రెడ్డి భవన్ వద్ద 600 మట్టి గణేశ్ విగ్రహాలను పంపిణీ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్య నిర్వహక అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్ పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడలో మట్టి గణపతుల ప్రతిమలను పంచుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

మట్టివినాయకులను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ నవీన్‌కుమార్

జూబ్లీహిల్స్ : గణేశ్ నవరాత్రి ఉత్సవాల ట్రాన్సిట్ వాక్‌లో డీసీ జాకియా సుల్తానా, ఈఈ రాజ్‌కుమార్

మట్టి వినాయకులను అందజేస్తున్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు.

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్ వద్ద మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

పేదల అభ్యున్నతికి పనిచేయాలి

మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, కార్తీక్‌రెడ్డి ను సన్మానిస్తున్న మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు

మణికొండ, సెప్టెంబర్ 5 : పేదల అభ్యున్నతికి పని చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి, సమస్యలు వివరించారు. పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు. మణికొండలో బీఆర్ఎస్ అధ్యక్షత పదవికి ప్రజల్లో ఉండి, కష్టాలు తెలిసిన నాయకుడు సీతారాం ధూళిపాళను నియమిస్తే బాగుంటుందని వివరించారు. దీనికి స్పందిస్తూ.. ఆదివారం పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేసి పార్టీ అధ్యక్ష పదవి బాధ్యతలను కట్టబెడుతామని తెలిపారు. మణికొండ మున్సిపాలిటీలో వినాయక నవరాత్రులను పురస్కరించుకొని మండపాల్లో దర్శనార్థం ముఖ్య అతిథులుగా హాజరుకావాలని వారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మణికొండ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగల్ల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, సీనియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, ఉపేంద్రనాథ్ రెడ్డి, యాలాల కిరణ్, రాజేంద్రప్రసాద్, షేక్ ఆరిఫ్, రామసుబ్బారెడ్డి, శ్రీధర్‌గుప్తా, ప్రవీణ్, రఫిక్, శివముదిరాజ్, తిరుపతి, ఎల్ల స్వామి, కృపాకర్, జైరామ్ పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 5 : నారాయణగూడలోని బాబుజగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అతిథి అధ్యాపకుల పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్ గురువారం తెలిపారు. ఇంగ్లిష్, హిందీ, సంస్కృతం, పొలిటికల్ సైన్స్, మ్యాథ్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, బోటనీ, బయోటెక్నాలజీ, మైక్రో బయాలజీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థులు 55 శాతం మార్కులతో పీజీ, సంబంధిత సబ్జెక్టుల్లో నెట్, సెట్, పీహెచ్‌డీ వంటి అదనపు అర్హతలు ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు నెల 10న సాయంత్రం 5 గంటల లోపు బయోడేటాలను కాలేజీ కార్యాలయంలో అందజేయాలని, 11న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని సూచించారు.

స్వయం ఉపాధి పథకాలు దరఖాస్తులు ఆహ్వానం

మహిళా సంఘాల సభ్యులతో వివరాలు వెల్లడిస్తున్న యూసీడీ డీపీఓ వెంకటకిషన్‌రావు

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 5 : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఆయా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వివిధ ఉపాధి పథకాలు ప్రవేశపెడుతున్నట్లు యూసీడీ డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటకిషన్‌రావు పేర్కొన్నారు. గురువారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో మహిళా సంఘాలకు ఆయా పథకాలపై అవగాహన కల్పించారు. మహిళా శక్తి పథకంలో భాగంగా గ్రూపుల వారీగా, వ్యక్తిగతంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జీహెచ్ఎంసీ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సంఘ సమావేశంలో తీర్మానాన్ని ఆమోదించి తాము నిర్వహించనున్న పథకం పేరుతో యూసుఫ్‌గూడ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలోని యూసీడీ సెక్షన్‌లో దరఖాస్తు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు వెంకటయ్య, ప్రశాంత్, శ్రీనివాస రావు, సురేశ్ పాల్గొన్నారు.

కేబీఆర్ పార్కువద్ద భూమి నుంచి పొగలు

బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్ద గురువారం రాత్రి ఓ అనూహ్య ఘటన జరిగింది. పార్కు గేటు వద్ద భూమిలో నుంచి ఆకస్మాత్తుగా పొగలు రావడాన్ని కొందరు పాదచారులు గమనించారు. అండర్ గ్రౌండ్ కేబుల్ ఏమైనా షాట్ సర్క్యూట్ అయి ఉంటుందా..మరే మై నా కారణమా అనేది తేలాల్సి ఉన్నది.

- ఖైరతాబాద్

ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చెరువు ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం సుల్తాన్‌పల్లికి చెందిన మాజీ వార్డు సభ్యుడు వీరచారి ఆధ్వర్యంలో ఇరిగేషన్‌శాఖ జిల్లా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుదియకు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు కావాలి ఈశ్వర్, కశ్వప్‌కుమార్, దేవేందర్ ఉన్నారు.

- శంషాబాద్ రూరల్

రైతులకు హక్కులు కల్పించాలి

అసైన్డ్ భూములపై బహుజన రైతులకు హక్కులు కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మఖ్దూం భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్,నాయకులు జె.కుమార్,యేసురత్నం, కె.సహదేవ్, ఆరుట్ల రాజ్‌కుమార్, వెంకటస్వామి, మనోహర్, కాంతారావు,గణపతి, రాములు పాల్గొన్నారు.

- హిమాయత్‌నగర్

పాలమాకుల గ్రామంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పార్టీ నాయకులు

పార్టీని వీడోద్దు..

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 5 : పార్టీని ఎవ్వరూ వీడోద్దని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిద్యాల శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్ తెలిపారు. గురువారం రాత్రి పాలమాకులలో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. కొంతమంది వారి స్వార్థం కోసం పార్టీని వీడినా అధైర్యపడొద్దన్నారు. త్వరలోనే బీఆర్ఎస్‌కు మంచిరోజులు వస్తామని, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌ల ఆధ్వర్యంలో పార్టీ త్వరలో పుంచుకుంటుందన్నారు. పదేండ్ల నుంచి అధికార పార్టీలో ఉన్న నాయకులు నేడు అధికారంలోకి కోల్పోయిన వెంటనే పార్టీని వీడడం సబబు కాదన్నారు. సమావేశంలో పార్టీ యూత్ అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్,మాజీ మండల కో-అప్షన్ సభ్యుడు గౌస్ పాషా, గూడెపు అశోక్, రాజునాయక్, రమేశ్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గిరిగౌడ్, ఆర్.ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

నార్సింగిలో అభివృద్ధి పనులు ప్రారంభం

పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ, సెప్టెంబర్ 5: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయిస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.10.10 కోట్లతో అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ముదిరాజ్ కో -ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్, వైస్ చైర్మన్ గోపాల విజయ్, కౌన్సిలర్లు బొల్లి యాదమ్మ, దార్గుపల్లి రేఖయాదగిరి, దుర్గేశ్ యాదవ్, శివారెడ్డి, కె.లక్ష్మిప్రవళికకిరణ్, గోపాల సునీతగణేశ్, గున్నాల అమరేందర్‌రెడ్డి, విజేతప్రశాంత్‌యాదవ్, ఆదిత్యరెడ్డి, నరేశ్, కమిషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి, డీఈ నర్సింహా రాజు, మేనేజర్ యోగేశ్, ఏఈ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిమ్స్‌లో ఎంహెచ్ఎం కోర్సు గడువు పెంపు

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ

ఖైరతాబాద్, సెప్టెంబర్ 5 : నిమ్స్‌లో మాస్టర్స్ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సులో దరఖాస్తుకు గడువును పెంచినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, కోర్సు అకాడమిక్ ఇన్‌చార్జి, లైజనింగ్ అధికారి డాక్టర్ మార్త రమేశ్ తెలిపారు. గురువారం సూపరింటెండెంట్ ఆఫీస్‌లో మీడియా సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. 2004లో ఎంహెచ్ఎం కోర్సును ప్రారంభించామని, వందలాది మంది కార్పొరేట్ హాస్పిటల్స్, ఫార్మా, మెడికల్ టూరిజం, ఇన్సూరెన్స్ సంస్థల్లో సీఈవో, జీఎం, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు.

రెండున్నర సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఈ కోర్సులో చేరేందుకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత చెంది ఉండాలని, ఈ నెల 16 లోపు ఆన్‌లైన్‌లో, హార్డ్ కాపీస్‌తో 18న సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. హాల్ టికెట్లు అక్టోబర్ 3న అందుబాటులో ఉంటాయని, అదే నెల 9న ఎంట్రన్స్ టెస్ట్ ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 3 , దివ్యాంగులకు 5 సంవత్సరాల సడలింపు ఉంటుందన్నారు. జనరల్‌లో 40 శాతం, ఎస్సీ, ఎస్టీలు 30 శాతం మార్కులు వస్తే అర్హత సాధిస్తారని, రెండేండ్ల కోర్సుతో పాటు నిమ్స్‌లో ఆర్నెళ్లు ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంటుందన్నారు. డిసెంబర్ 31 నాటికి 30 ఏండ్లు దాటవద్దన్నారు. వివరాలకు www. nimsedu.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

హిమాయత్‌నగర్ : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన గురువారం నారాయణగూడ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై షఫీ తెలిపిన వివరాల ప్రకారం.. రోషన్ మెడికల్ షాప్ సమీపంలో ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి (50) పడిఉన్నట్లు స్థానికులు 100కు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి నారాయణగూడ పోలీసులు చేరుకుని 108కు సమాచారం ఇవ్వగా.. వైద్యసిబ్బంది పరీక్షించి అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మోహన్‌సింగ్ పేరుతో కింగ్‌కోఠి దవాఖానలో ఔట్ పెషెంట్‌గా చూయించుకున్నట్లు జేబు లో చిట్టి లభించింది. అనారోగ్యంతోనే మృతిచెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. సంబంధీకులు 040- 2785 2579 ను సంప్రదించాలని సూచించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

భవన కార్మికుడు మృతి

వెంగళరావునగర్ : భవనంపై నుంచి జారిపడి కార్మికుడు మృతి చెందాడు. వెంగళరావునగర్ డివిజన్, కల్యాణ్‌నగర్ చౌరస్తా సమీపంలో భవన నిర్మాణ కార్మికుడు జారి కిందపడి ప్రాణాలు కోల్పోయిన ఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ భవనం ప్రాంగణంలో మరో భవన నిర్మాణ పనులు జరుగున్నాయి. మధ్యప్రదేశ్ , బాలాఘాట్‌కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఉమాశంకర్(32) పని చేస్తూ.. పైనుంచి జారి కిందపడ్డాడు. చికిత్స కోసం దవాఖానకు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖాన మార్చురీకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

అమ్మవారి విగ్రహం ధ్వంసం

మైలార్‌దేవ్‌పల్లి : అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. లక్ష్మిగూడ వాంబే కాలనీలో దుర్గామాత ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఉదయం పూజలు చేసేందుకు భక్తులు వెళ్లగా అమ్మవారి విగ్రహం ధ్వంసం చేసి కనిపించింది. స్థానికులు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



పద్మశాలిపురంలోని ప్రభుత్వ పాఠశాలలలో ..

మార్కండేయనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులను ఉపాధ్యాయులుగా తయారు చేసిన అంగన్‌వాడీ టీచర్లు

శివరాంపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించిన కమిటీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి

సరితను సన్మానిస్తున్న కలెక్టర్ శశాంక, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 5 : మొదటి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని పద్మశాలిపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యాయులు రమేశ్ రెడ్డి, హెచ్ఎం రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కండేయనగర్‌లో.. అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ రత్నకుమారి పిల్లలను ఉపాధ్యాయులుగా తయారు చేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. నేటి బాలలే రేపటి పౌరులని చిన్నప్పటి నుంచి నైతిక విలువలు తెలియజేయాలని సూచించారు.

బండ్లగూడ : విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని శివరాంపల్లి స్కూల్ కమిటీ అధ్యక్షుడు పడమటి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నాలుగు ప్రభుత్వ పాఠశాలల 80 మంది ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం కిషన్, ఉపాధ్యాయులు నరసింహ చారి, సుదర్శన్, సుధాకర్, కృష్ణయ్య, సునీత, అంజమ్మ పాల్గొన్నారు.

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 5 : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పిల్లోనిగూడ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న బి.సరితకు అవార్డు వచ్చింది. గురువారం రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ శశాంక, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అవార్డును అందజేసి సన్మానించారు.

మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, విఠల్‌కుమార్, హెచ్ఎం నిరంజన్, మున్సిపల్ కో- ఆప్షన్ సభ్యులు సిద్ధప్ప, నాయకులు బుడోళ్లు శ్రీరాములు, రవికాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివరాంరెడ్డి, ఎరువుల కుమార్, శ్రావణ్, గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- మణికొండ

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, లైజనింగ్ అధికారి, ఎంహెచ్ఎం కోర్సు అకాడమిక్ ఇన్‌చార్జి డాక్టర్ మార్త రమేశ్‌కు విద్యార్థులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

-ఖైరతాబాద్

ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యం

వెంగళరావునగర్, సెప్టెంబర్ 5: తన భార్యాపిల్లలు కనిపించడం లేదంటూ భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. కార్మికనగర్‌కు చెందిన మాజీ సైనికుడు ఎస్.ఎన్. పృథ్వీరాజ్ సనత్‌నగర్ ఈఎస్ఐలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. రోజువారీ మాదిరిగానే బుధవారం డ్యూటీకి వెళ్లి, సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా.. అతడి భార్య కె.జ్యోతి , కూతుళ్లు మౌనిక, నందిని, యశస్విని కనిపించలేదు. ఫోన్ చేసినా స్పందన రాలేదు. చిన్న గొడవతో భార్యాబిడ్డలు ఇల్లు విడిచి వెళ్లారని పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నాడు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆచూకీ తెలిస్తే చెప్పండి

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 5 : అవివాహిత అదృశ్యం కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. షేక్‌పేట్ లక్ష్మణ్‌నగర్‌కు చెందిన హూర్ ఫాతిమా 2022లో అదృశ్యమైంది. తన కూతురు కనబడడం లేదని 2022 అక్టోబర్‌లో ఆమె తల్లి నిఖత్ ఫాతిమా అప్పటి గోల్కొండ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. ఇటీవల ఆ కేసు ఫిలింనగర్ పీఎస్‌కు బదిలీ అయింది. అదృశ్యమైన మహిళ ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని ఫిలింనగర్ పోలీసులు ఒక ప్రకటనలో కోరారు. వి.అంజనమ్మ, ఎస్సై.. 87126 61495 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఘాన్సిమియాగూడను.. పంచాయతీగానే కొనసాగించాలి

ఘాన్సిమియాగూడను పంచాయతీగానే కొనసాగించాలని కోరుతూ.. గురువారం గ్రామస్తులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం వ్యవసాయంతో పాటు గ్రామీణ వాతావరణంగా ఉన్నదని మున్సిపాలిటీలో విలీనం చేయవద్దని కోరారు. శంషాబాద్ పట్టణానికి 6 కి.మీ., ఔటర్‌రింగ్‌రోడ్డుకు 5 కి.మీ. దూరం ఉన్న ఘాన్సిమియాగూడను మున్సిపాలిటీలో విలీనం చేయడం మంచిది కాదని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ శశాంకతో మాట్లాడారు. వినతి పత్రం అందజేసిన వారిలో చంద్రారెడ్డి, గణేశ్ గుప్త, నీరటి రాజుముదిరాజ్, జగన్ గౌడ్, చిలకమర్రి నర్సింహ, ఆలయం మాజీ చైర్మన్ రాంనాథ్‌ముదిరాజ్, మల్లేశ్ గౌడ్, ఇమ్రాన్, రవీందర్‌గౌడ్, కిట్టుముదిరాజ్, శ్రీనివాస్‌గౌడ్, చంద్రయ్య ఉన్నారు.

- శంషాబాద్ రూరల్